క్లుప్తంగా

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ డైరీల పంపిణీ



సచివాలయ ఏఎన్ఎంలకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ డైరీలను అందించిన సీహెచ్‌సీ సూపరింటెండెంటు డాక్టర్ గౌతమి

వై.రామవరం: మండలంలోని అన్ని సచివాలయాల ఏఎన్ఎంలకు సోమవారం స్థానిక సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.గౌతమి ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ డైరీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతు వైద్యారోగ్యశాఖ నుంచి విడుదలైన ఈ డైరీలలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేసే వ్యాధులు, ఆరోగ్యశ్రీ సేవలందించే ఆస్పత్రులు, జాయిన్ చేసే విధానం, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తదితర వివరాలన్నీ ఉన్నాయన్నారు. వీటిని అభ్యసించడం ద్వారా సచివాలయ ఏఎన్ఎమ్‌లంతా అవగాహన కల్పించుకుని, అర్హులందరికీ వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో సేవలు అందించాలని ఆమె కోరారు. సచివాలయ ఏఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ శకుంతల, సర్పంచ్ గణేష్

అనంతగిరి: మండలంలోని పినకోట పంచాయతీలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పినకోట నుంచి ఎండపాడు వరకు రూ.6.5 లక్షలతో, చల్లగెడ్డ నుంచి బొర్రాపాలెం వరకు రూ.6.5 లక్షలతో ఫర్మేషన్ రోడ్డు పనులకు వైస్ ఎంపీపీ శకుంతల, స్థానిక సర్పంచ్ గణేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడతూ మారుమూల గ్రామాల్లో రహదారుల కల్పనకు ప్రభుత్వం, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేక కృషి చేస్తున్నారని, గిరిజనులను తరపున రుణపడి ఉంటామన్నారు. అప్పలకొండ, నాగేశ్వరరావు, వీఆర్పీ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా అశోక్‌కుమార్

మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం ఇన్‌చార్జి ఎంపీడీవోగా బి.అశోక్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. వై.రామవరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న ఈయనకు మారేడుమిల్లి ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మారేడుమిల్లి రెగ్యులర్ ఎంపీడీవోగా ఉన్న వీర కిషోర్ ట్రైనింగ్ నిమిత్తం గుంటూరు జిల్లా బాపట్లకి వెళ్లారు.

తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ



మాట్లాడుతున్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: తాగునీరు, పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఆయన సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై పలు సూచనలిచ్చారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తం



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న జడ్డంగి ఎస్ఐ షరీఫ్

రాజవొమ్మంగి: మండలంలోని లోదొడ్డి పంచయతీ కేశవరం గ్రామంలో జడ్డంగి ఎస్ఐ షరీఫ్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ రుణ యాప్‌ల ద్వారా జాగ్రత్తగా ఉండాలని, రుణాల తీసుకోవద్దన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను వివరించారు. క్షణికావేశంలో ఆత్మహత్య ప్రయత్నాలు చేయవద్దని హితవు పలికారు. సర్పంచ్ లోతా రామారావు, మహిళా పోలీస్ లోవకుమారి, ఏఎస్ఐ సత్తిబాబు, పీసీ రామకృష్ణ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



కసూంగూడ గ్రామస్తులతో కన్వీనర్లు, గృహసారథులు

అరకులోయ రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వం -నేడు వైఎస్సార్‌సీపీ పాలనలో వ్యత్యాసాన్ని వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తూ, దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.

- అరకులోయ మండలంలో సుంకరమెట్ట పంచాయతీ కినంగూడ గ్రామంలో సచివాలయ కన్వీనర్లు రాధ, గణేష్, ప్రదీప్ తదితరులు పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

హుకుంపేట: మండలంలోని బీమవరం, మెరకచింత పంచాయతీ గసరపల్లి, రంగసింగపాడు, భీమవరం, చిట్టంపాడు గ్రామాల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, పార్టీ యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, ఎంపీటీసీ రజని, సర్పంచ్‌లు సన్నిబాబు, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: డుంబ్రిగుడ మండలంలోని అరమ, గుంటగన్నెల పంచాయతీల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు... మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి, కన్వీనర్ గణపతి, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, ఎంపీటీసీ పద్మ, నాయకులు తుమ్‌నాథ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



గసరపల్లిలో ఇంటికి స్టిక్కర్ అతికిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం, నాయకులు

జి.మాడుగుల: మండలంలో పలు పంచాయతీల్లోని గ్రామాల్లో సోమవారం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారథులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

మండలంలోని నేరేడువలస, జి.మాడుగుల, వంజరి, వాకపల్లి, చిట్టంపుట్టు తదతర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, వైస్ సర్పంచ్ గణపతి, నాయకులు శ్రీనివాసనాయుడు, బాలన్న, శ్రీను, బొంజునాయుడు, పండుదొర, తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో డైలీనగర్, చిన్నగడ్డ పంచాయతీ గడపరాయిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ హలియా రాణి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్ వలీ తదితరులు పాల్గొన్నారు.



అరమ పంచాయతీ ఇంటికి స్టిక్కర్లు అతికిస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ,నేతలు

కొయ్యూరు: మండలంలోని రావణాపల్లి, పాత రావణాపల్లి, ఆడాకులలో జరిగిన కార్యక్రమంలో చింతపల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ జె.రాజులమ్మ , ఏఎంసీ డైరెక్టర్ భరత్, సర్పంచ్ చంద్రరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు గజ్జియ్య దొర, కన్వీనర్ అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: కోట సచివాలయం పరిధిలోని కోట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ కె.కనకరాజు, నాయకులు భారతిబాబు, సుజానమ్మ, సర్పంచ్ జి.చిన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.



నేరేడువలసలో కరపత్రాలు అందిస్తున్న సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ విజయకుమారి

చింతూరు: మండలంలోని ఏడుగురాళ్లపల్లి, చట్టిలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్యామల విజయ్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాబూరావు, ఉపసర్పంచ్ రాముడు, రాంబాబు, వీరయ్య పాల్గొన్నారు.

గంగవరం: నెల్లిపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పాతర రమణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పెబ్బిలి కనకలక్ష్మి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, ఉప సర్పంచ్ భాను, నాయకులు పి.బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరు పేటలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ, ఉప సర్పంచ్ కాలచర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: లబ్బర్తి పంచాయతీలోని పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మిరియాల సత్యవతి, కన్వీనర్ మురళీకృష్ణ, కో-ఆప్షన్‌మెంబర్ కామేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు బ్రోచర్ అందజేస్తున్న సర్పంచ్ పుష్పలత

కూనవరం: వెంకటాయపాలెం సచివాలయం కూళ్లపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సోందె ముత్తమ్మ, యూత్ ప్రసిడెంట్ సోందె పాపారావు, సచివాలయం కన్వీనర్లు పూర్ణ, వీర్రాజు, సుధాకర్, నాగేశ్వరరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని కన్నాయిగూడెం సచివాలయాల, తోటపల్లి పంచాయతీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగమణి, దుర్గాలక్ష్మి, నాయకులు మణి,మోసం కన్న, కోటేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని సుజనకోట ,కర్రిముఖిపుట్టు పంచాయతీల్లో సుజనపేట, మెరకచింత, జర్రిపడ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, సచివాలయ కన్వీనర్ రాంప్రసాద్, నేతలు పులిరాజు,రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రావణాపల్లిలో పర్యటిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ రాజులమ్మ, నేతలు



కోట గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఏడుగురాళ్లపల్లిలో బ్రోచర్ అందజేస్తున్న నేతలు



నెల్లిపూడిలో కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



ఇందుకూరుపేటలో కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



లబ్బర్తి గ్రామంలో బ్రోచర్ అందజేస్తున్న సర్పంచ్ సత్యవతి తదితరులు



కూళ్లపాడులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్, నాయకులు



కన్నాయిగూడెంలో స్థానికులకు బ్రోచర్ అందజేస్తున్న నాయకులు



సుజనపేటలో కరపత్రం అందజేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్

కుల్లుపాడుకు రహదారి మోక్షం

హుకుంపేట: కుల్లుపాడు గ్రామానికి ఏళ్ల నాటి కళ నేడు నెరవేరిందని, గ్రామానికి రహదారి మోక్షం లభించినట్టు సర్పంచ్ సుబ్లారి చంటమ్మ అన్నారు. మండలంలోని ములియపుట్టు జంక్షన్ నుంచి కుల్లుపాడు గ్రామం వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.38లక్షలతో రెండు కిలోమీటర్ల మంజూరైన బీటి రోడ్డు నిర్మాణ పనులను ఆమె సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఎంతోమంది నాయకులు వచ్చినా ఈ గ్రామానికి రహదారి నిర్మించలేదని, జగనన్న పాలనలో ఈ ప్రాంతానికి మోక్షం లభించిందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఈ ప్రాంతంలో రెండు బీటి రోడ్లు, తాగునీరు, సాగునీరు కోసం చెరువులు, గ్రామల్లో రచ్చబండ తదితర పనులు చేపట్టామన్నారు. సర్పంచ్ సేవలను గ్రామస్తులు అభినందించారు. నాయకులు అనిల్‌కుమార్, నరసింహామూర్తి, సోమరాజు, మత్యరాజు, నాగరాజు, సునీల్ పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ చంటమ్మ, నాయకులు

ఈవోపీఆర్డీగా నాయుడు నియామకం

జి.మాడుగుల: మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డీగా ఎస్.జి.వి.ఎం.నాయుడు సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో చంద్రశేఖరరావు స్థానిక పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నాయుడును(ఎఫ్ఏసీ)ఈవోపీఆర్డీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈవోపీఆర్డీగా నాయుడును నియమిస్తూ ఎంపీడీవో నియామక పత్రాన్ని అందజేశారు. నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కారానికి, పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారిస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఈవోపీఆర్డీ నాయుడును అభినందించారు.



నాయుడుకు ఈవోపీఆర్డీ నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

ఉపాధ్యాయుల నియామకం



ఉపాధ్యాయులకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎంఈవో బాబూరావు

హుకుంపేట: మండల పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో డీఎస్సీ 1998 ద్వారా సెలెక్ట్ అయిన ఏడుగురు ఉపాధ్యాయుల భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసినట్టు ఎంఈవో బాబూరావు చెప్పారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఎస్.కోటగరువు, భూర్జ, దిగుడుపుట్టు, డొంకినివలస, ములియపుట్టు, బిరిసింగి, సీసాయిపనుకు ప్రాంతాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులు చేరనున్నట్టు తెలిపారు. ఈ మేరకు వారికి సోమవారం నియామకపత్రాలు అందజేశామన్నారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

గూడెంకొత్తవీధి: పంచాయతీ అభివృద్ధికి అంతా సహకరించాలని సర్పంచ్ సుభద్ర అన్నారు. పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ జరిగింది. కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. పలు తీర్మానాలు చేశారు.



మాట్లాడుతున్న సర్పంచ్ సుభద్ర

చలివేంద్రం ప్రారంభం

కూనవరం: స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం దాతలు వీర్రాజు, రామారావు, నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. సాయి కిరాణా బ్రదర్స్ మజ్జిగ సరఫరా చేశారు. సిన్ జెంటా కంపెనీ ఏరి యా కో-ఆర్డినేటర్ రామకృష్ణ చలివేంద్రానికి నీరు సరఫరా చేయనున్నట్టు వీర్రాజు తెలిపారు.

ప్రచార భేరి పోస్టర్ ఆవిష్కరణ

అనంతగిరి: మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రచార భేరి పోస్టర్‌ను సీపీఎం, సీపీఐ నాయకులు మోస్య, నాగులు ఆవిష్కరించారు. అరకులోయలో ఈనెల 25న భారీ బహిరంగ సభ జరుగుతుందని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సమస్యలపై తీర్మానం

అరకులోయ రూరల్: సమస్యలపై గ్రామ సభలో తీర్మానం చేయాలని పీసా కమిటీ కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. యండపల్లివలస, పట్టణ పరిధిలో గిరిజనేతరులు 1/70 చట్టాన్ని ఉల్లంఘించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలన్నారు. ఆయా సమస్యలపై స్పందించాలని కోరుతూ సచివాలయం-2 వద్ద నిరసన తెలిపారు.


నేడు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పర్యటించనున్నారు.ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఇక్కడకు విచ్చేస్తున్న ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు, తదితర కార్యక్రమాల్లో ఆమె పాల్గొంటారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

రేపు మూడు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అడ్డతీగల: అడ్డతీగల, రాజవొమ్మంగి, వై.రామవరం మండలాల్లో బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో రంపచోడవరం ఈఈ యూసఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్అండ్‌బీ రోడ్డు విస్తరణ పనుల కారణంగా లైన్లు మరమ్మతులు చేపడుతుండడంతో ఆయా సమయంలో మూడు మండలాలకు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలల్లో ఎంఈవో తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో రామచంద్రరావు

పాడేరు: మండలంలో పోతంగి పంచాయతీ గొందిగుడ ఎంపీపీ పాఠశాలను సోమవారం ఎంఈవో రామచంద్రరావు గొందిగుడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడో విడతలో నాడు-నేడు పనుల ద్వారా పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయుడు శెట్టి అప్పలరాజు తదితరులున్నారు.

నేడు వంజరిలో గడప గడపకు

జి.మాడుగుల: మండలంలో వంజరి గ్రామ సచివాలయం పరిధిలో కొత్తూరుపాడు, ఉలవరపాడు, వంజరి గ్రామాల్లో మంగళవారం పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండం నాయుడు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొవాలని ఆయన కోరారు.

గ్రామాల్లో సోలార్ వీధి దీపాలు

హుకుంపేట: మండల కేంద్రంతో పాటు మండలంలోని కొంతిలి తదితర పంచాయతీల్లో అరకు ఎంపీ గొడ్డేటి మాధవి నిధులతో సమకూర్చిన సోలార్ వీధి దీపాలను సర్పంచ్‌లు సమిడ వెంకటపూర్ణిమ, రేగం రమేష్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వీధి దీపాల ఏర్పాటుతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

సోలార్ వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న సర్పంచ్ వెంకటపూర్ణిమ, నాయకులు



ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఘనంగా సన్మానం



పాడేరులో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని సన్మానిస్తున్న గృహసారథులు

జి.మాడుగుల: మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలసి పాడేరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుతీరు సమీక్షించి, ప్రజల సమస్యలు పరిష్కరిండంలో ఎమ్మెల్యే ఎంతగానో శ్రమిస్తున్నందుకు ఈ సన్మానం చేస్తున్నట్టు వారు చెప్పారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు, వినతులు పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యే పనిచేయాలని సూచించారు. గృహసారథుల సంఘం నాయకుడు బాలకృష్ణ, గృహసారథులు, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

అరకులోయ రూరల్: ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్ఐ సంతోష్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని రహదారులు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వజ్రాలమెట్ట, యండపల్లివలస తదితర ప్రాంతాల్లోని ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశామన్నారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రాణాలు ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు.



ప్రమాదాలు జరిగే స్థలంలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు

నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు

అనంతగిరి: ఆర్అండ్‌బీశాఖ పరిధిలోగల రహదారుల్లో నాణ్యత ప్రమాణాలతో మరమ్మతు పనులు చేపడుతున్నామని ఆర్అండ్‌బీశాఖ ఈఈ బాలసుందర్ అన్నారు. మండలంలోని దిబ్బపాలెం నుంచి పెదకోట ఆర్అండ్‌బీ రోడ్డులో సుమారు రూ.1.50కోట్లతో జరుగుతున్న మరమ్మతు పనులను ఆయన సోమవారం పరిశీలించారు. రెండు రోజులు క్రితం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పెదకోటలో పర్యటించగా, రోడ్డు మరమ్మతు పనులపై స్థానికులు ఆయన దృష్టికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాలతో ఈఈ బాలసుందర్, సిబ్బందితో కలిసి పెదకోట రోడ్డులోని జరుగుతున్న పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. డీఈ వెంకటరావు, జేఈ నగేంద్ర, తదితరులున్నారు.



పెదకోటలో రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈఈ బాలసుందర్